# 6

# *'EL*: "దేవుడు"

పాత నిబంధనలోగాని క్రొత్త నిబంధనలోగాని – నరునికిగాని, దేవునికిగాని ప్రత్యేకమైన అర్థం లేని పేర్లు కనుగొనడం కష్టం. పైగా, బైబిలు ఎంత జాగ్రత్తగా వ్రాయబడిందో ఒకడు గుర్తించినప్పుడు, దేవుని గూర్చిన ఏ పేరేగాని, వర్ణనయేగాని సూటిగా ప్రాముఖ్యమై యుంటుంది. దేవునికి సంబంధించి పాత నిబంధనలోని పేర్లు మరియు వర్ణనలను ప్రదర్శించడమే ఈ క్రింది స్టడీస్ యొక్క ప్రయత్నమై ఉంది. ఆయనకు తన ప్రజల ద్వారా యివ్వబడిన పేర్లలో ఆయన స్వయంగా ఎన్నిక చేసికొన్న వాటిలో బహు విశేషమైన అర్థం ఉంది. షోకేస్‌లోని అమూల్యమైన ఆభరణాలను పరీక్షిస్తున్నట్లు, ఈ పేర్లను పఠించడంలో దేవునియెడల మనకున్న గణ్యత వృద్ధియగుతుంది.

నామవాచకము మూలమైన *'EL* లేదా *'Eloh* అనే ధాతువుమీద హెబ్రీలో దేవుని యొక్క సాధారణమైన నామకరణం ఏర్పడింది. హెబ్రీ పుంలింగ ఏక వచనానికి *im* కలిపితే బహువచనం ఔతుంది; ఈ విధంగా *'elohim* అనే పదాన్ని కూడా మనం ఎదుర్కొంటాం. "ఆ నామవాచక రూపము బహువచనం, అయితే ఏక వచనంగా సూచింప బడుతుంది. కొన్ని సార్లు దీనిని 'గాంభీర్య బహువచనం'" అని పిలుస్తారు.[1] పాత నిబంధన నిరంతరం ఒకే దేవుని సూచిస్తూ, విగ్రహారాధన యొక్క బహు దేవతత్వాన్ని ఖండిస్తుంది. ఈ విధంగా ఈ నామవాచకపు ధాతువును బట్టి దేవుని పేర్లు లేక బిరుదులు ఏర్పడ్డాయని మనం గ్రహించడం ప్రాముఖ్యం.

## *'ELOHIM*: "దేవుడు"

పాత నిబంధనలో దేవుని గూర్చిన తొలి వర్ణన ఆది. 1:1లో: "ఆదియందు దేవుడు [*'elohim*] భూమ్యాకాశములను సృజించెను."

### "దేవుడు" అనే పదానికి అర్థం

**తప్పుగా చేసిన భావన.** "దేవుడు" మరియు "మంచి" అనే పదాలు బాంధవ్యం గలవని కొందరు తలంచారు. ఇంగ్లీషు స్పెల్లింగులో అవి దగ్గరగా ఉన్న మాట వాస్తవమే. (God and good). ఆది. 1:1 మీద Adam Clarke కామెంట్ చేస్తూ Anglo-Saxon పదం "god" అనే దానిలో అటు దేవుడు మరియు మంచితనం ఉన్నట్లు సూచించాడు. బైబిలు దేవుని గూర్చి ఒకడు ఆలోచన చేసేటప్పుడు, "God" (దేవుడు) అనే పదం ఎలా సాటి చేయవచ్చో గ్రహించవచ్చు. ఎందుకంటే, బైబిలు దేవుడు మంచితనానికి సారాంశంగా ఉన్నాడు. "యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలిసికొనుడి" అని దావీదు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశాడు (కీర్తన. 34:8). బైబిలునకు వెలుపల "దేవతలనబడేవి" మంచివి కావు. "దేవత" (god) అనే పదం

మంచితనాన్ని చూపునదైతే, అన్యదేవతల విగ్రహాలకు దానిని వర్తింపజేసినప్పుడు అది బహు తప్పుగా చేయబడిందన్న సంగతిని గ్రహించాలి. యురానస్ తన సొంత పిల్లలను ద్వేషించి చెరసాలలో వేయించాడట. “దేవతలకు రాజు” అవ్వడానికి గాను జూపిటర్ తన సొంత తండ్రిని పడద్రోసినట్టు కథలు చెప్పబడ్డాయి. అన్య దేవతలు అత్యాసగలిగినట్టును, కలహ ప్రియులుగను, కామలోలతగలవారుగాను చిత్రింపబడ్డారు.

ఏదియెలాగున్నా, ఆది. 1:1లో మోషే ఉపయోగించిన *’elohim* అనే పదానికి “మంచి” అనే మాటకు సంబంధంలేదు. “మంచి” (ఉత్తమము) అనే పదం *tobh* అనే హెబ్రీ పదంనుండి, ఆది. 1:4లో ఉన్నట్టు వచ్చింది: *’Elohim*, దేవుడు, వెలుగు మంచిదైనట్టు *tobh* చూచెను. ఇంగ్లీషు పదాలు “god” and “good” ఒకే విధమైన అక్షరాలు కలిగియుండడం తటస్థించింది గాని హెబ్రీలో (తెలుగులో వలె) ఆ పదాల మధ్య అలాటి సంబంధమే లేదు.

**“దేవుడు” అనే పదానికి “ఆరాధన పొందు” (వాడు) అని అర్థం.** ఇంగ్లీష్ నిఘంటువులో ఈ పదం “పూజించు,” “ఆరాధించు” అక్కడనుండి “దేవుడు” తరువాత ఆరాధన పొందు (వాడు) అనే మూల భావానికి జాడ తీస్తుంది. అలాగే, *’elohim* అనే పదానికి క్రియావాచకము *‘alah* (ఇస్లాము పేరులోని “Allah” లో కన్పించినట్టుగా) అంటే, “భయముతో చెంతకు పోవుట” అని అర్థం. అది “ఆరాధించుట” అనే అర్థానికి వచ్చి చేరుకుంది.

భయము అనే దానిలో “భయపడు” అనే పదం సహజంగానే యిమిడియుంది – భక్తి పూర్వకమైన భయంలో అది పోయింది, మరియు అరాధనకు పాత్రమైన గొప్ప బీయింగ్ (Being) పట్ల పూజనీయమైన భావన కలిగింది. తత్ ఫలితంగా, సందర్భంలో, ఒకడు దేవునికి భయపడుతున్నాడంటే దేవుని ఆరాధిస్తున్నాడనే భావం వచ్చింది. “నీ దేవుడైన యెహోవాకు భయపడవలెను” అని మోషే వ్రాశాడు (ద్వితీయో. 6:13); అయితే, మోషే యొక్క ప్రతిపాదనను ప్రభువైన యేసు కోట్ చేసేటప్పుడు, “భయపడవలెను” అనే మాటను దానికి సంబంధించి సందర్భానుసారమైన భావముతో “ –**ప్రభు**వైన నీ దేవునికి మ్రొక్కి …” అని అన్నాడు (మత్తయి 4:10). “భయము” *yare’* అనే పదం నుండి దేవుడు అనే పదం సంగ్రహింపబడినందునను, భయము అనేది ఆరాధన అనే భావంతో ఉపయోగింపబడినందునను, “దేవుడు” అనే పదమూ, ఆరాధన అనే భావన తప్పక సంబంధం కలిగియుండాలి.[2]

**ఆరాధనకు పాత్రుడైన ఒకే వ్యక్తి** (Being). ఆది. 1:1లో ఉపయోగింపబడినట్టు “దేవుడు” అనే పదం ఆరాధనకు పాత్రుడైన వానికి సూచించడం మాత్రమే గాక, ఆరాధనకు పాత్రుడైన ఒకే వ్యక్తిని సూచిస్తుంది. ఆది. 1:1లో సూచింపబడిన ప్రత్యేకమైన దేవుని ఏకైకత పది ఆజ్ఞలలో మొదటి దానియందు తరువాత వ్రాయబడింది: “నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు” (నిర్గమ. 20:3). “నీ దేవుడైన యెహోవాకు భయపడి ఆయనను సేవించవలె” నని చేయబడిన ప్రతిపాదనలో (ద్వితీయో. 10:20), “మాత్రమే” అనే పదం గ్రాహ్యమని ప్రభువైన యేసు తలంచారు. ఏది గుప్తం చేయబడిందో, దానిని ఆయన యిస్తూ, “**ప్రభు**వైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను” అని అన్నారు (మత్తయి 4:10). ఈ విశ్వమంతటిలో ఆరాధనకు పాత్రుడైన ఒకే ఒక వ్యక్తి (Being) ఉన్నట్టు పాఠకుని మనస్సును ఒప్పించడానికి పాత నిబంధనలో దేవుని ఈ విధంగా వర్ణించడం జరిగినట్టుంది.

### *’Elohim* అనే పదం బహువచనం

మోషే రచనలో, “god” అనే దాన్ని “gods” అని బహువచనంలోనికి మార్చడానికి “S” అనే అక్షరాన్ని కలుపలేదు. బహువచనాలు “im” అనేది పదాన్ని చేర్చడం ద్వారా చేయబడ్డాయి; అప్పుడు, *’elohim* అనే పదం బహువచనం.[3] ఏదియెలాగున్నా, *’elohim* అనే పదం సజీవుడగు సత్య దేవుని సూచిస్తున్నప్పుడు, బహువచనమైన హెబ్రీ పదాన్ని “దేవుడు” (“God”) అనే ఏకవచన పదంగా తర్జుమా చేశారు. ఆది. 1:1లా ఒక్కడైన సజీవుడగు దేవుని సూచిస్తుందా లేదా అనే విషయం సందర్భం తీర్మానిస్తుంది. నిర్గమ. 20:3 యొక్క సందర్భం వేరే. అక్కడ *’elohim* అనే పదం ప్రత్యక్షమౌతుంది; అయితే దేవతలని బహువచనంలో ఆ సందర్భం సూచిస్తుంది: “నేను తప్ప వేరొక దేవుళ్లు (gods) [*’elohim*] నీకు ఉండకూడదు.”[4]

దేవుని వర్ణించడానికి పాత నిబంధన బహువచనాన్ని ఎందుకు ఉపయోగిస్తుందనే విషయం చాలా చర్చను రేకెత్తించింది. విషయ పరిజ్ఞానంలేని నాస్తికులు ఈ విషయాన్ని పట్టుకొని, ప్రాచీన బహు దేవతత్వానికి “రుజువుగా” వినియోగింపజూచారు; కాని పాత నిబంధన గ్రంథ వాక్యాన్ని శ్రద్ధగా పఠించిన విద్యార్థులు ఎన్నడు అలాటి నిందారోపణ చేయలేదు. ఆది. 1:1లో తెలుపబడిన సృష్టికర్త లేఖనాల్లో “ఒక్కడు” అని (ద్వితీయో. 6:4); ఆయనకు వేరుగా “ఏ దేవుడును లేడని” (యెషయా 44:6) గట్టిగా నిలదీశాయి. దీనికి తోడు దాని కర్తగా బహువచనపు నామవాచకం ఉన్నా, “సృజించెను” అని ఆది. 1:1లోని గ్రంథ వాక్యము హెబ్రీలో ఏకవచనంలో ఉంది. సరిగా వ్రాయబడిన గ్రంథ వాక్యంలో బహువచనపు నామవాచకం ఒక వ్యక్తి (Being) దేవుని సూచిస్తున్నట్టు రుజువు నిస్తుంది.

ప్రాచీనుల మధ్య, బహువచనపు నామవాచకం ఉపయోగించడంలో అధికారం గుప్తం చేయబడినట్టు కన్పిస్తుంది. ఆది. 42:30లో యోసేపును వర్ణించడానికి ఉపయోగింపబడిన “ప్రభువా” అనే పదం బహువచన రూపంలో ఉంది. ఫరోను వర్ణించడానికి బహువచన రూపాలు ఉపయోగింపబడ్డాయి, మరియు ఒక “దేవతను” వర్ణించడానికి విగ్రహారాధకులగు జనులు బహువచన రూపాలను వినియోగించారు. అలాటి బహువచనాలు సంఖ్యను సూచించవు గాని – గౌరవాన్ని, అధికారాన్ని సూచిస్తాయి – ఈలాటి స్పష్టమైన ప్రయోగం బైబిల్లోను, వెలుపలను కూడా ఉంది. అందువలన మహా విశ్వం యొక్క దేవుని వర్ణించడానికి బహువచనంతో వర్ణించడంలో ఆశ్చర్యపడనవసరం లేదు. దేవుని సూచించే యితర పేర్లలో కూడా బహువచన రూపాలను మనం కనుగొంటాం. “ప్రభువా” (ఆది. 15:2), “పరిశుద్ధ దేవుని” (సామె. 9:10), “సృష్టికర్త” (ప్రసంగి 12:1), మరియు “సృజించినవాడు” (యెషయా 54:5) అనే పదాల తర్జుమాలో కూడా యిదే సత్యం.

దేవత్వాన్ని గూర్చిన బోధ ప్రశస్తమైయింది. పరిశుద్ధాత్మను గూర్చిన తప్పునిసరియైన సూచన ఆది. 1:2లో చేయబడింది, పరోక్షమైన రిఫరెన్సు క్రీస్తువారిని గురించి చేయబడింది. ఆది. 1:26; 3:22; 11:7లో (యోహాను 1:1–3 చూడు). ఏదియెలా గున్నా, ప్రస్తుతపు సమాచారం అనుమతించిన మేరకు, ఆది. 1:1లో *’elohim* అనే పద ప్రయోగంవలన దేవత్వాన్ని సూచించే ఏ ఉద్దేశమున్నట్టు లేదు. అయితే బహువచనం యొక్క రూపం గొప్ప సృష్టికర్త యొక్క ఘనతయు, గౌరవం సూచింపబడింది.

**కలుగజేయు దేవుడు**

దేవుని, *'Elohim* యొక్క బైబిలు తొలి వర్ణన "సృజించు" *bara'* అని అర్థమిచ్చు మాటకు నరుడు ఎన్నడు కర్తగా ఉండలేదు. దేవుడు సృజించినవాటిని రూపుదిద్దడం, మల్చడం, దేవుడు సృజించినవాటిని అమర్చడం వంటి పనులను మానవుడు చేయగలడు గాని; దేవుడు మాత్రమే సృజించగలడు (యెషయా 65:17; ఆమోసు 4:13లను చూడు). టేబుల్‌వంటి వస్తువులను చేయడానికి మ్రానులు యిస్తే నరుడు చేయబూనుకుంటాడే గాని, "దేవుడు మాత్రమే వృక్షాలను చేయగలడు."

ఆదికాండంలోని సృష్టిని చేయడానికి దేవుడు ఏ పదార్థాలతో ఆరంభించలేదు. మానవ దేహాన్ని నిర్మించడానికి ("మన్ను") పదార్థంతో పని చేసినట్టు మనం చదువుతాం (ఆది. 2:7), భూ జంతువును గూర్చి కూడా (ఆది. 2:19), అయితే నేలమంటిని చేయడానికి దేవుడు దేనితో పని చేసింది మనం ఎరుగం. శూన్యములోనుండి సృష్టి చేయబడినట్టు గుప్తం చేయబడింది. ఆయన పలుకగా అది కలిగెను; ఆయన ఆజ్ఞాపించగా అది నిలిచెను (కీర్తన. 33:6; హెబ్రీ. 11:3). ఆయన "సృష్టికర్త," *Bore'* అని పిలువ బడడంలో, సృజించడం, చేయడం లేక రూపించడం అనే కార్యాలు చేసినట్టు నొక్కి చెప్పబడ్డాయి (యెషయా 40:28); *'Oseh*, "సృజించినవాడు" (యెషయా 54:5); మరియు *Yotser*, "కట్టువాడు లేక రూపించువాడు" ("చేయువాడు"; యెషయా 45:11).

ఈలాగున ఆది. 1:1లో *'Elohim* ఆరాధనకు పాత్రుడగు వ్యక్తి (Being), ఆరాధనకు పాత్రుడగు ఒకే బీయింగ్, సమస్త (డిగ్నిటీ) హోదా, ఘనత, అధికారంగల బీయింగ్ లోకాలను మరియు నరుని శూన్యంలోనుండి సృజింపగలిగినవాడు. దేవునియొక్క ఈ చిత్రాలు మన హృదయాలలో ఘనత చెల్లించేలా నింపి ఆయనకు గౌరవం, పూజ చేసేలా నడిపించాలి. "రండి నమస్కారము చేసి సాగిలపడుదము; మనలను సృజించిన యెహోవా సన్నిధిని మోకరించుదము" (కీర్తన. 95:7).

## *HA'ELOHIM*: "దేవుడు" ("THE GOD")

ఆది. 5:22లో హనోకు *Ha'elohim* తో నడిచినట్టు మోషే ప్రత్యేకించి తెలియజేశాడు, అక్షరార్థంగా "the God" అని అర్థం. హెబ్రీ భాషలో *Ha* అనేది *'elohim* దేవుడు అనే దానికి ముందుగా వచ్చిందంటే, సాధారణంగా గ్రాహ్యమయ్యే భావమేమంటే *"Ha* [ఒక్కడైయున్న సత్యవంతుడు సజీవుడునగు] *'elohim* దేవుడు" అనియే.

*'Elohim* కు ముందు *Ha* అనేది ప్రత్యక్షం కాకముందు బైబిల్లో "దేవుడు" అనే పదం డెబ్భైయొక్క సార్లు సూచింపబడింది. డెబ్భై రెండవ రిఫరెన్సులో *Ha* అనే ఉప పదం (ఆర్టికల్) చేర్చబడడానికి మంచి కారణమేదో ఉండి తీరాలి.

సృష్టి ఆరంభంలో, విగ్రహాలు, బొమ్మలు, తక్కిన అబద్ధపు దైవములు ఉనికిలో లేనే లేవు; నరుడు బహుగా తప్పి పోవడంవలన విగ్రహారాధన వచ్చింది, హనోకు జతకూడి నడిచిన దేవుని గూర్చి మోషే ప్రత్యేకించి చెప్పడంలో, హనోకు దినాలు వచ్చేసరికి, విగ్రహారాధన గుర్తింపబడిన సమస్యగా మారినట్టుంది. ఇతరులు ఏమి జరిగిస్తున్నా, సత్యవంతుడును, సజీవుడైన దేవునియెడల హనోకు చూపిన నమ్మకానికి పవిత్ర గ్రంథ లేఖకుడు అభినందనను చెల్లించాడు. ఆదాము అనంతరం వందలు లేక వేల సంవత్సరాల తరువాత *'elohim* కు

ముందు *Ha* అనే ఉప పదం (ఆర్టికల్) వచ్చిందనే ప్రాముఖ్యత, ఆరంభంలో బహు దేవతారాధన ఎనిమిదవ శతాబ్దంలోని ఏకేశ్వరవాదంగా పరిణామం చెందుకొంటూ వచ్చిందనే వాదనను వ్యతిరేకించుతూ బలంగా నిలుస్తుంది. ఇంకను, ఆరంభపు ఏకేశ్వర విశ్వాసం క్షీణించి బహు దేవతారాధనగా మారిందని అది సూచిస్తుంది.

*Ha'elohim* అనే ప్రయోగం తొలిగా ఉపయోగింపబడిన తరువాత, ఆదికాండపు తరువాత అధ్యాయంలో తిరిగి ప్రత్యక్షమయ్యింది. హనోకు మనుమడైన నోవహు దినములలోని సంగతులను గూర్చి తెలియజేస్తూ, మోషే తిరిగి కు ముందు *Ha* అనే ఉప పదాన్ని (ఆర్టికల్‌ను) – మరల బహు ప్రాముఖ్యమైనట్టు కన్పించే రూపంలో ఉపయోగించాడు. *Ha'elohim* దేవుని కుమారులు, విగ్రహాలను ఆరాధింప నిరాకరించిన వారు, అద్వితీయ సత్యదేవునియందు నమ్మకత్వాన్ని నిలుపుకొంటున్నవారు, (తామే) మరొక దిశగా దోషం జరిగించారు: బహు భార్యత్వానికి లోనైయ్యారు. అనేక దైవాలను ఆరాధించే ఉద్వేగాన్ని నిరోధించగలిగిన ఈ మనుష్యులు, ఎక్కువమంది భార్యలను చేసికోవాలనే ఉద్వేగాన్ని నిరోధించుకోలేకపోయారు. ఒక పురుషుడు ఒక భార్యతో ఏక శరీరమై యుండాలనే దేవుని ఉపదేశాన్ని ఉల్లంఘించి, అనేక భార్యలతో ఏక శరీరం కాజూచారు.

జాగ్రత్తగా కూర్చబడిన హెబ్రీ గ్రంథం – బహు దేవతారాధనకు ముందు ఏకేశ్వర విశ్వాసం ఉన్నట్టు గుప్తం చేస్తుంది గాని తలక్రిందులుగా కాదు. విగ్రహారాధన అందరి అభిమానాన్ని చూరగొంటున్న దినాల్లో అద్వితీయ సత్యదేవునికి నమ్మకంగా మిగిలి పోయినట్టు బలమైన సూచనను మనం కనుగొంటాం. తరువాత, నోవహు దినాల్లో, సిద్ధాంతంలో సత్యదేవునికి నమ్మకంగా ఉన్నవారు, సన్మార్గం విషయంలో నమ్మకంగా లేకపోయారు.

## *'EL 'ELYON*: "సర్వోన్నతుడగు దేవుడు"

ఆది. 14:18లో దేవుని గూర్చి మరొక వర్ణనను మనం కనుగొంటాం: "మరియు షాలేము రాజైన మెల్కీసెదెకు రొట్టెను ద్రాక్షారసమును తీసికొనివచ్చెను. అతడు సర్వోన్నతుడగు దేవునికి యాజకుడు [*'EL 'Elyon*]."

ఇక్కడ, బైబిలు మూల వాక్యంలో మొదటిసారిగా దేవుడు *'El* అని వర్ణించబడ్డాడు. దాదాపు అసలు భావం "బలవంతుడు" లేక "శక్తివంతుడు" అయ్యుండవచ్చు. దేవునియొక్క బలాతిశయమును బట్టి, ఈ పదం దేవుడు అనే భావం క్రిందికి వచ్చింది. దేవుని వర్ణించే పాత నిబంధన వర్ణన, *'Elohim* అంటే "ఆరాధనకు పాత్రుడు" అనే భావాన్ని ముందుగానే చూచాం. ఇక్కడ మనం యింకొక హెబ్రీ పదాన్ని *'El* ఎదుర్కొంటాం, యిది కూడా దేవునినే సూచిస్తుంది, అయితే యిది బలాన్ని తెలుపుతోంది.

ఆది. 14:18లో *'El* అనే దానితో చేర్చబడి, "బలవంతుడు" అని అర్థంతో దేవుని వర్ణించే మరొక *'Elyon* అనే పదం చేర్చబడింది. *'Elyon* అనే పదం ఎత్తయిన, సర్వోన్నతమైన, హెచ్చింపబడిన, సర్వోత్కృష్టమైన వాటికి ఈ పదం వర్తింపజేయ బడుతుంది. అప్పుడు పాత నిబంధన యొక్క దేవుని గూర్చిన వర్ణనలలో యిది, సర్వోన్నతంగా హెచ్చింపబడిన బలవంతుడు అనే భావాన్ని గుర్తించమంటుంది.

దేవుడు అత్యున్నతమైన, పరిశుద్ధ స్థలంలో నివసించువాడైనా (యెషయా 57:15; 66:1), జాతీయ నాయకుని మనం సూచించేలా, ఆది. 14:18లో ఆయన ఒక సైన్యముల కధిపతియని

పలుకబడ్డాడు. ఈ విధంగా (సంపూర్ణమైన అధికారిగా) సర్వాధికారిగా వర్ణింపబడ్డాడు.

దేవుడు, "సర్వోన్నతుడగు దేవుడని," *'EL 'Elyon* మొదటిగా వర్ణింపబడిన సందర్భంలో బలవంతుడగువానికి సర్వాధికారముందని ప్రత్యేకించి సూచింపబడే రెండు ఏరియాలున్నాయి. భూమ్యాకాశాలకు దేవుడు సొంతగాడైనట్టు స్తుతింపబడ్డాడు. సుప్రీమ్ కమాండరుగా, కేవలం 318 మంది పౌరులను మాత్రమే సైనికులనుగా ఉపయోగించు కొని, నాలుగు తిరుగబడిన సైన్యాలను ఓడించగలిగాడు (ఆది. 14:14–16).

దేవుని గూర్చిన సరియైన వర్ణన సరియైన స్థలంలో ఉపయోగింపబడింది. బలవంతుడైనవాడు తన సొంత ఆస్తియైన భూమ్యాకాశముల మీద, వాటిలోనున్న సమస్తంతో సహా – సర్వాధికారియై ఉన్నాడు. ఆ నాలుగు తిరుగుబాటు సైన్యాలచేత ఆయన విసికింపబడడు లేదా ఓడింపబడడు.

## *'EL SHADDAI*: "సర్వశక్తిగల దేవుడు"

ఆయన బలాన్ని వర్ణించడానికి తన్నుగూర్చి దేవుడు మరొక పదాన్ని అబ్రాముకు సూచించాడు. ఆది. 17:1లో *'EL Shaddai* "సర్వశక్తిగల దేవుడు" అనే వర్ణనతో తొలిసారి ప్రత్యక్షమయ్యాడు.

*Shaddai* అని దేవుడు తన్ను తాను వర్ణించుకొనడం చాలా ఎక్కువైన కష్టానికి దారితీసింది, ఎందుకంటే "కఠినంగా వ్యవహరించు, పాడుచేయు, నాశనముచేయు" అని అర్థమిచ్చునట్టి క్రియా పదంనుండి యిది తేబడినట్టుంది. ఏదియెలాగున్నా, *Shaddai* అనే పదం తొలిగా ప్రయోగింపబడినప్పుడు పాడు, నాశనం చేసే ఏ విషయాన్ని కనుపరచలేదు – తాను చెప్పినదానిని చేయగల ఆయన సామర్థ్యాన్నే కేవలం సూచించింది. ఆ సందర్భంలో, *'EL Shaddai* నూరేండ్ల తండ్రికి ఒక కుమారుని యివ్వగలిగినట్టునూ, గొడ్రాలు, పిల్లలు కనని (యెషయా 54:1) తొంబై ఏండ్ల భార్య తల్లియై, అబ్రాహాము శారాలనుండి జనములను చేయగలవాడుగా కన్పించేవాడు. "నీకు అత్యధికముగా సంతానవృద్ధి కలుగజేసి నీలోనుండి జనములు వచ్చునట్లు నియమించుదును, రాజులును నీలోనుండి వచ్చెదరు" అని *'EL Shaddai* వాగ్దానం చేశాడు (ఆది. 17:6).

*Shaddai* అనే పదం బలము మరియు శక్తిని ప్రశ్న లేకుండా సూచిస్తుంది, అయితే ఎల్లప్పుడు పాడు, నాశనం చేసే దిశలో కాదు. పరిశుద్ధ మూల వాక్యమందు ప్రారంభంలో ఈ పద ప్రయోగం "సర్వశక్తిగల" అనే తర్జుమాకు సాధారణంగా యోగ్యతనిచ్చింది. ఏ శక్తియు దేవుని శక్తియంత గొప్పది కాదు. భూమిక్రింద, లోపల, పైన ఉన్న ప్రతి బలమును ఆయన మీద ఆనుకొనవలసియుంటుంది, తక్కువైయుంటుంది, మరియు "నేను సర్వశక్తిగల దేవుడను" అని అబ్రాముతో చెప్పినవాని అనుమతికి లోనైయుంటుంది.

దేవుడు సర్వశక్తిగలవాడని ఎరిగి, *'EL Shaddai* యిచ్చే ఏ అభయంలోనైనా అబ్రాము నిశ్చింతగా విశ్రమించగలడు. ఆలాటి దేవుడు తన వాగ్దానాన్ని నెరవేర్చగలడని అబ్రాము ఎరుగును. గనుక సర్వశక్తునియొక్క బలమునందు, "అనగా మృతులను సజీవులనుగా చేయువాడును, లేనివాటిని ఉన్నట్టుగానే పిలుచువాడునైన దేవునియందు," అబ్రాహాము "నిరీక్షణకు ఆధారము లేనప్పుడు అతడు నిరీక్షణ కలిగి నమ్మెను" (రోమా 4:17, 18).

అనేక కష్టాల అనంతరం మరియు రమారమి రెండువేల సంవత్సరాల తరువాత, ఎన్నడూ

మరచిపోకుండ, శోధింపనశక్యమైన తన యోచన ప్రకారం దేవుడైన యెహోవా అబ్రాహామును అనేక జనములకు తండ్రినిగా చేశాడు. క్రీస్తుకు సంబంధులు, ఏ బాంధవ్యానికి, రక్తానికి సంబంధించినవారైనా, అబ్రాహాము సంతానమైయుండి, వాగ్దానమునుబట్టి వారసులునై ఉన్నారు (గలతీ. 3:26–29). *'EL Shaddai* "సర్వశక్తిగల దేవుడు" అని దేవుడు తన్ను తాను రుజువు చేసికొన్నాడు.

## *'EL 'OLAM*: "నిత్యుడైన దేవుడు"

ఆయన బలములోవలెనే, దేవుడు కాలమందును అపరిమితుడైయున్నాడు. ఆయనకు ఆది. 21:33లో యివ్వబడిన నామమందు యిది సూచింపబడుతుంది: *'EL 'Olam* "నిత్యుడైన దేవుడు."

*'Olam* అనే పదం "దాగు," "రహస్యముగానుండు" అని అర్థమిచ్చే క్రియా రూపం నుండి వచ్చింది. సూత్రంలో, *'olam* అంటే "దాచబడిన కాలం," "అపరిమితమైన కాలం," లేక "అంతులేని కాలం." *'olam* కాలం ఎంత అపరిమితమైనదో సందర్భమే తీర్మానించాలి.

### కొన్నిసార్లు *'Olam* పరిమితిగా ఉంటుంది

ఏ పరిమితి అర్థంమీద విధింపబడిందో దాదాపుగా ఎల్లప్పుడును *'olam* ఉపయోగింపబడిన దానిని బట్టి సూచిస్తుంది. ఉదాహరణకు, సంఖ్యా. 10:8లో, అహరోను యాజకులవలన ఊదబడే బూరలు *'olam* గా ("శాశ్వతమైనవిగా"; NASB) చేయ బడ్డాయి. ఆ విధి ప్రకటింపబడిన నాటినుండి, అహరోను యాజకత్వమే ఉండకుండ నిలిచిపోయింది. అలాగే, పరిశుద్ధ స్థలంలో ప్రవేశింపక మునుపు గంగాళములో కాళ్లు చేతులు కడుగుకొనవలెనని (నిర్గమ. 30:21) *'olam* (శాశ్వతం, నిరంతరం) గా ఆజ్ఞాపించ బడింది గాని, గంగాళము, పరిశుద్ధ స్థలము, యాజకులు శతాబ్దాలకు పూర్వమే గతించిపోయాయ్.

అలాగే, సున్నతి (ఆది. 17:13; గలతీ. 6:15 కూడా చూడు), మరియు సబ్బాతు దినాలు (నిర్గమ. 31:16; కొలస్సీ. 2:16 కూడా చూడు) యోనా చేప గర్భంలోవలె (యోనా 2:6) *'olam* (నిరంతరం) ఉండాలి. గనుక, కొన్నిసార్లు, *'olam* సంభవం కొద్ది కాలానికి సంబంధించిందేనని మూల వాక్యమే చూపుతోంది.

### దేవునిపై ఏ పరిమితియు విధింపబడదు

*'EL 'Olam* "నిత్యుడైన దేవుని" మీద ఏ కాల పరిమితియు ఉన్నట్టు ఎక్కడా లేదు. ఆయన నిత్య నివాసి (యెషయా 57:15), (ఆయన యుగయుగములకు) నిత్యత్వమునుండి నిత్యత్వంవరకు ఉన్నవాడు (కీర్తన. 90:1, 2), ఆయన అమరత్వముగలవాడై ఉన్నాడు (1 తిమోతి 6:16)! ఆయన నిత్యాశ్రయ దుర్గము (యెషయా 26:4) మరియు "మహా వృద్ధుడు" (దానియేలు 7:9).

### దేవుని సహజ గుణములపై ఏ పరిమితి విధింపబడదు

దేవుడు తానే కాలంలేనివాడైనట్టు, ఆయన 'olam (శాశ్వతమైన) సహజ గుణములపై ఏలాటి పరిమితియు విధింపబడదు. ఆయన పేరు (నిర్గమ. 3:15), ఆయన ప్రేమ (యిర్మీయా

31:3), ఆయన కృప (కీర్తన. 103:17), ఆయన మహిమ (కీర్తన. 104:31), ఆయన సత్యము (కీర్తన. 117:2), ఆయన నీతి (కీర్తన. 119:142) నిరంతరము నిలుచును.

**ఆయన కుమారుని మీద ఏ పరిమితి మోపబడదు**

తండ్రియైన దేవునితో ఎంత సత్యమో, పురాతన కాలమునుండి *'olam* – శాశ్వత కాలంవరకు ఆయన కుమారుని ప్రత్యక్షతయు సత్యమే (మీకా 5:2). యేసు క్రీస్తు సహితము "నిత్యుడగు తండ్రి" యనే బిరుదుతో పిలువబడ్డాడు (యెషయా 9:6), ఆయన సంవత్సరములు తరగవు అని కూడా చెప్పబడింది (హెబ్రీ. 1:10–12). ఆయన నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా ఉన్నాడు (హెబ్రీ. 13:8).

క్రీస్తుకు చెందే పరిమితిలేని నిత్యత్వం తండ్రి/కుమారులనే భాష ఉదహరించేదని ప్రదర్శిస్తుంది, ఎందుకంటే కుమారుడు తండ్రియంత వయస్సు గలవాడు కాడు. మానవ భాష ప్రకారం ప్రభువైన యేసు అక్షరార్థంగా కుమారుడైయుంటే, దైవికమైన తల్లికూడా అవసరమైయుంటుంది. మరియ భౌతికమైన యేసుయొక్క తల్లియైనా, *Logos* గా, వాక్యము దేవుడైయుండి, మరియకు ముందే ఉన్నవాడైయున్నాడు (యోహాను 1:1–3).

గనుక, తండ్రి/కుమారుల బాంధవ్యం అలంకార రూపంగా తీసికోవలసి యుంటుంది. క్రీస్తు "నిత్యత్వంలో కనబడినవాడు" అనడం పరస్పర విరుద్ధం; వాస్తవంగా "begotten" అనే ఆంగ్ల పదం (తెలుగులో పుట్టినవాడు) తప్పు తర్జుమా.[5] పైగా, దేవత్వము మానవ కుటుంబాన్ని పోలినదైతే పరిశుద్ధాత్మ స్థితి ఆ కుటుంబంలో తెలియనిదై యుంటుంది. క్రీస్తుకు కాల పరిమితి పెట్టకున్నట్టయితే కుటుంబపు భాష ఉదాహరణల ఏరియాలో మాత్రమే నిలుపవలసి యుంటుంది.

**దేవుడు ప్రసాదించే జీవం మీద ఏ పరిమితి మోపకూడదు**

ఏదెను తోటనుండి పంపివేయబడినప్పుడు మానవ జీవితము పరిమితి చేయబడింది. "జీవవృక్ష ఫలమును కూడ తీసికొని తిని నిరంతరము జీవించు" అవకాశం యికమీదట లేదు (ఆది. 3:22). పరిమితులు లేకుండ నిరంతరం జీవించే క్రీస్తు యేసు, నరుని పునరుద్ధరించాడు; అతనికి తిరిగి దేవుని పరదైసులోనున్న జీవవృక్షానికి అవకాశాన్ని అనుగ్రహించాడు (ప్రకటన 2:7). అంత్యదినమున వానిని లేపినప్పుడు ఒకనికి ఆ జీవం వస్తుంది (యోహాను 6:40). తన కుమారునియందు దేవుడు నిలిపిన నిత్య జీవము (1 యోహాను 5:11) – చావునొందకయుండు తన కుమారుడు ఎంత నిత్యుడో ఆ జీవము అంత నిత్యమైనది (లూకా 20:36; యోహాను 3:16 చూడు) – అక్షయమైనది మరియు అమర్త్యమైనది (రోమా 2:7; 1 కొరింథీ. 15:51–55).

**అవిధేయులైనవారి వేదన కాలానికి ఏ పరిమితియు మోపబడదు**

విభేదించి సత్యమును నమ్మని కొందరికి అపరిమితమైన శ్రమ, వేదన కలిగి దుఃఖమయమౌతుంది (రోమా 2:8). దేవునితో పరలోకమందు ఉండే ఆనందదాయకమగు జీవితం ఎలా "శాశ్వత" మై యుంటుందో, నరకంలో అపవాది, వాని దూతలతో ఉండేది కూడా ఆలాగే ఉంటుంది (మత్తయి 25:41, 46; 2 థెస్స. 1:6–9). నరమాత్రులు నరకంమీద కాల పరిమాణాన్ని ఉంచి, పరలోకానికి కాల పరిమాణాన్ని తొలగించారు. ఏదియెలాగున్నా,

అపరిమితమైన పరలోకాన్ని గూర్చి బోధించే బైబిలే అపరిమితమైన నరకాన్ని గూర్చి బోధిస్తుంది. వారిలో ఒకనికిని వేరైనను చిగురైనను లేకుండ కాల్చి వేయబడుదురు (మలాకీ 4:1) అనే ఉదాహరణను అక్షరార్థంగా తీసికొన్నవాడు మరణించిన తరువాత ధనవంతుని బాధను గూర్చిన చరిత్రను నిరాకరించ బలవంతపెట్టబడ్డాడు (లూకా 16). "దుష్టులు కొయ్యకాలు వలె కాల్చివేయబడుదురు" అనే మాటలను బట్టి, మరణానంతరం శరీరం నాశనమయ్యే మాట వాస్తవమేగాని ఆత్మ లయము కాదు. నరకంలో గడిపే కాలాన్ని ఒకడు పరిమితి చేసినట్టయితే, అదే సమయంలో అతడు పరలోకాన్ని పరిమితి చేస్తున్నాడు.

*'Olam*, "నిరంతరం," అనే పదం కొన్నిసార్లు సందర్భ పరిమితులకు లోనైయున్నట్టు లేఖనాలు తేటపరచుతున్నాయి. ఏదియెలాగున్నా, దేవుని ఉనికి మీదగాని, క్రీస్తు మీదగాని, దేవుని సహజ లక్షణాల మీదగాని, ఆయన ప్రసాదించిన ప్రాణం (జీవం) మీదగాని, లేదా ఆయన విధించే శిక్షయందుగాని బైబిలు ఏ పరిమితులను నియమించలేదు. అబ్రాహాము బలిపీఠమును కట్టి నిత్యుడగు దేవునికి దానిని సమర్పించినప్పుడు, శ్రేష్ఠమైన దేశములో – అనగా పరలోక సంబంధమైన దానిలో తాను నిరంతరం ఉండబోతానని అతడు విశ్వసించాడు (హెబ్రీ. 11:14, 15).

---

సూచనలు

[1]C. L. Seow, *A Grammar for Biblical Hebrew* (Nashville: Abingdon Press, 1986), 18n2. [2]*'Elohim* ("దేవుళ్లు") ఆరాధనను పొందే కర్మను సూచిస్తున్నా, దేవతలను గూర్చి (కీర్తన. 8:5 మరియు హెబ్రీ. 2:7లను పోల్చి చూడు), మానవ న్యాయాధిపతులు, ఏలికలను గూర్చి (నిర్గమ. 22:8, 9, 28; 1 సమూ. 28:13). మానవులను గూర్చి (కీర్తన. 82:6; యోహాను 10:34) ఆ పదం ఉపయోగపెట్టబడింది. [3]"దేవుడు" *'eloah* అనే ఏక వచనం బహు అరుదు. పాత నిబంధనలో అది 57 సార్లు మాత్రమే వస్తుంది. అయితే *'elohim* అనే బహువచనపు పదం 2,570 సార్లు వస్తుంది. [4]KJVలో, "కెరూబు" అనే పదం – హెబ్రీ. 9:5లో హెబ్రీలోను ఆంగ్లంలోను "కెరూబులు" అని యివ్వబడింది. [5]*Monogenes* (యోహాను 1:14, 18; 3:16, 18; 1 యోహాను 4:9) అక్షరార్థంగా "only begotten" కాదు, ఏకైకమైన, ఒకే ఒక్క రకమైన అని అక్షరార్థం.